BHARATH SAMACHAR DIGITAL

11, డిసెంబర్ 2025, గురువారం భారత్ సమాచార్

తాళ్లపల్లి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ ప్రావీణ్య



భారత్ సమాచార్, సంగారెడ్డి జిల్లా: సర్పంచ్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తాళ్లపల్లిలోని పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. సదాశివపేట మండలం నందికంది గ్రామంలో సర్పంచ్ ఎన్నికల ప్రక్రియను జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సర్పంచ్ మొదటి దశ ఎన్నికలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయన్నారు. సంగారెడ్డి జిల్లాలో ఏడు మండలాలు 111 గ్రామాలలో సర్పంచ్ ఎన్నికలు కొనసాగుతున్నాయని, సమస్యత్మక ప్రాంతాలను గుర్తించి వెబ్ కాస్టింగ్ నిర్వహిస్తున్నామని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మీడియాకు వెల్లడించారు.

© 2025 Bharath Samachar